## కమణీయం భద్రావతి భావనాబుషీంద్రుల కళ్యాణోత్సవం

-వైభవంగా స్వామివార్ల ఉత్సవమూర్తుల ఊరేగింపు

-భక్తిశ్రద్ధలతో భక్తమార్కండేయస్వామి జయంతి

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



భద్రావతి భావనాబుషీంద్రుల కళ్యాణోత్సవం జరుగుతున్న దృశ్యం



ప్రత్యేక పూజలందుకున్న భక్తమార్కండేయస్వామి

పట్టణంలోని భక్త మార్కండేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం పంచమి శుక్రవారం భద్రావతి భావనాబుషీంద్రుల కళ్యాణమహోత్సవం వైభవంగా జరిగింది. భక్త మార్కండేయస్వామి జయంతి మహోత్సవం (22వ వార్షికోత్సవం) సందర్భంగా ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో శోభాయమానంగా తీర్చిదిద్దిన స్వామివార్ల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ పట్టణంలో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఫణిస్వామి ఆధ్వర్యంలో మంత్రోశ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ భద్రావతి భావనాబుషీంద్రుల కళ్యాణోత్సవం కొనసాగింది. కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున తరలిరాగా మధ్యాన్నం అన్నదాన కార్యక్రమ జరిగింది. ఈకార్యక్రమంలో పద్మశాలి, తొగటవీరక్షత్రియ, దేవాంగ, కుర్ని సామాజిక వర్గాలకు చెందిన వారితోపాటు భక్తులు పాల్గొన్నారు.

## తక్షణమే పీఆర్‌సీని నియమించి ఐఆర్ ప్రకటించాలి

-ఏపీటీఎఫ్ (1983) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటసుబ్బయ్య



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ (1983) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటసుబ్బయ్య తదితరులు

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త

ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీని నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని ఏపీటీఎఫ్ (1983) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. ఫెడరేషన్ సభ్యత్వ నమోదు నిమిత్తం మండలంలో పర్యటించిన సందర్భంగా ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు పూర్తవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాలు, జీవితాల్లో ఎలాంటి మార్పు కనిపించడంలేదన్నారు. 2023 జూలై 1 నాటికి అమలు కావాల్సిన నూతన పీఆర్‌సీ నేటికీ కమిషన్ నియమించలేదన్నారు. గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ అంశం పరిష్కారానికి నోచుకోలేదన్నారు. విధానం ప్రధానమైన విద్యలో ప్రధానమవుతున్న భోదనేతర కార్యక్రమాలు అభ్యసనకు ఆటంకంగా మారుతున్నాయన్నారు. అశాస్త్రీయ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసే కార్యక్రమం అలానే ఉండిపోయిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేలాది కోట్ల రూపాయలు బకాయిలు నేటికీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. 2003 డీఎస్సీ ఉద్యోగ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ వర్తింపజేసే కేంద్ర మెమో నంబర్ 53 దేశంలో చాలా రాష్ట్రాలు అమలు చేసినా రాష్ట్రంలో నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు.

**నూతన మండల కమిటీ ఎన్నిక :** ఏపీటీఎఫ్ (1983) నూతన మండల కమిటీను ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా తలారి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఆదినారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రామాంజినేయులు, నాయకులు బి.హనుమప్ప, సాకే భాస్కర్, ఎస్.కిషోర్, చింతా మనోహర్, కె.దాదా ఖలంధర్, సింగాడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవ'కొండ'పై సహజ సిద్ధంగా ఏర్పడిన శివలింగాకృతి

-భక్తిపారవశ్యంలో మునిగిపోతున్న శివ భక్తులు

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



ఉరవకొండ కొండపై సహజ సిద్ధంగా ఏర్పడిన శివలింగాకృతి

ఉరవకొండ కొండపై సహజ సిద్ధంగా ఏర్పడిన శివలింగాకృతిని చూసి శివ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు. కొండపై గల బడే సోమప్ప లింగం ప్రతిరూపమే కొండపై దర్శనమిస్తోందని స్వామివారి లీలలకు ఇది ప్రతిరూపమని అంటున్నారు. కొండపై బడే సోమప్ప స్వామివారు కొలువై ఈ ప్రాంతాన్ని కాపాడుతున్నారని చెబుతున్నారు. ఆలయం వద్ద ధ్యానముద్రలో ఉన్న శివుని భారీ విగ్రహాన్ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని వారు చెబుతున్నారు.

## నాయిబ్రాహ్మణ కమిటీహాల్ నిర్మాణానికి షిరిడిసాయి గ్లోబల్ ట్రస్ట్ ఆర్థికసహాయం

భూమిపూజ చేసిన గ్లోబల్ ట్రస్ట్ చైర్పర్సన్ శిల్పా

పెనుకొండ జనవరి 23 (ప్రభాతవార్త)



భూమి పూజ చేస్తున్న ట్రస్ట్ చైర్పర్సన్ శిల్ప



మాట్లాడుతున్న ట్రస్ట్ చైర్పర్సన్ శిల్ప.

పెనుకొండ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో పెనుకొండ పట్టణంలోని ఎగువుగడ్డ ప్రాంతంలో నాయిబ్రాహ్మణుల సంగీతపాఠశాల కమిటీ హాల్ నిర్మాణం చేపట్టారు. శుక్రవారం షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్పా కమిటీ హాల్ నిర్మాణంకు ట్రస్ట్ సిబ్బంది, నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులతో కలిసి వేద పండితుల మంత్రోచ్చనులతో భూమిపూజ చేశారు. ట్రస్ట్ చైర్పర్సన్ భూమి పూజకు వచ్చిన సందర్భంగా నాయి బ్రాహ్మణులు మంగళ వాయిద్యాలతో ట్రస్ట్ చైర్పర్సన్ శిల్పాకు ఘన స్వాగతం పలికారు. భూమిపూజ అనంతరం చైర్ పర్సన్ శిల్ప మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల కమిటీ హాల్ స్లాబ్ కు అవసరమైన ఆర్థిక సహాయం అందించి పూర్తిచేయించే బాధ్యత ట్రస్ట్ తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్పర్సన్ శిల్ప ను, ఆమె తండ్రి భాస్కర్ రెడ్డిని నాయి బ్రాహ్మణ సంఘం మహిళలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిల్పా తండ్రి భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సిబ్బంది చిట్టిబాబు, హరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు ఎం సి బాబు, సంగం అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటేశులు, కార్యదర్శులు ఆంజనేయులు, ప్రభాకర్, కోశాధికారి ఆంజనేయులు, సలహాదారు వెంకటరాముడు తదితర సంఘం నాయకులు, నాయి బ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంపై శిక్షణ

బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త



వర్షాధార ప్రాంత అభివృద్ధిపై వివరిస్తున్న ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు

రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అమలు చేయనున్న వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంపై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం మండలంలోని దంపెట్ల గ్రామంలో వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం శిక్షణా కార్యక్రమంను వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశాలను ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్, జిల్లా వ్యవసాయ సలహా శిక్షణ కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య రైతులను వివరించారు. వర్షాధార ప్రాంతాల్లో ఉత్పాదకత పెంచడం, నీటి వనరుల సమర్ధ వినియోగం, రైతుల ఆదాయం పెంచడం, నేల ఆరోగ్యం మెరుగు పరచడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చెయ్యడం, పశుపోషణ, అనుబంధ కార్యకలాపాలు, గ్రామీణ జీవనోపాధి భద్రత వంటి విషయాలపై కూలంకుషంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, విస్తరణ అధికారి రావి శ్రీనివాస్, దంపెట్ల గ్రామ వ్యవసాయ సహాయకుడు శ్రీకాంత్, రవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అప్పరాచెరువులో జాతీయ ఓటర్ల దినోత్సవం



జాతీయ ఓటర్ల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు నాయకులు

బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

జాతీయ ఓటర్ల దినోత్సవంను ఓటర్లతో కలిసి అధికారులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని అప్పరాచెరువు ఎంపీ యూపీ పాఠశాలలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం(25 జనవరి 2026) నిర్వహించారు. ఓటర్లను సాధికారులను చేయడం, అప్రమత్తంగా, సురక్షితంగా సమాచారం అందించడం హెల్ప్‌లైన్ 1950 ఓటర్లను సాధికారులుగా, అప్రమత్తంగా, సమాచారం అందించేవారిగా చేయడం జరిగింది. కార్యక్రమంలో బత్తలపల్లి మండలం బిజెపి మాజీ అధ్యక్షులు ఆకులేటి వీరనారప్ప, గ్రామపంచాయతీ వీఆర్వో నరసింహులు, సర్పంచ్ శారదమ్మ, సత్యనారాయణరెడ్డి సచివాలయం సిబ్బంది, బత్తలపల్లి మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి ముసుగు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని కందులను విక్రయించండి

బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త



కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ధర్మవరం ఆర్డీవో

ఖరీఫ్ సీజన్ లో రైతులకు దక్కిన కంది దిగుబడిని విక్రయించడానికి రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మా నాయక్ లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో, ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంది పంట సాగు చేసిన రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఇదే విషయం రైతులకు తెలియజేసి త్వరిత గతిన రిజిస్ట్రేషన్ చేసుకునేలా రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణలత, వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్ప, రైతులు పాల్గొన్నారు.

## రేపు 108 సామూహిక సూర్యనమస్కారాలు

ధర్మవరంటౌన్, జనవరి 23 ప్రభాతవార్త



యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్ రెడ్డి (ఫైల్ ఫోటో)

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా రోడ్డుపై ధర్మవరం యోగా అసోషియేషన్ ఆద్వర్యంలో రథసప్తమి సందర్భంగా 108 సూర్యనమస్కారాలు కార్యక్రమానికి తరలిరావాలని యోగా అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 630గంటల నుండి 730గంటల వరకు సామూహిక సూర్యసమస్కారాలు చేయడం జరుగుతుందన్నారు.

## మంత్రి సత్యకుమార్ ను కలిసిన ధర్మవరం బీజేపీ నాయకుడు

ధర్మవరంటౌన్, జనవరి 23 ప్రభాతవార్త



మంత్రిసత్యకుమార్యాదవ్ ను కలిసిన ధర్మవరం బీజేపీ నాయకులు చిగిచెర్ల అరవిందరెడ్డి

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ను ధర్మవరం బీజేపీ నాయకుడు చిగిచెర్ల అరవిందరెడ్డి శుక్రవారం విజయవాడలోకలిశారు. మంత్రిసత్యకుమార్యాదవ్ అరవిందరెడ్డిని ఆప్యాయంగా పలుకరిస్తూ మండలంలోని సమస్యల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీజిల్లా అధ్యక్షుడు జీఎంశేఖర్ కూడా ఉన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

గుత్తి, జనవరి 23 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి ఎదురొడ్డి ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరమేష్, జెవివి జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి, రామాంజి, నిజాముద్దీన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్‌యాదవ్, గౌతమ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



నేతాజీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

-ఉరవకొండలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు శుక్రవారం ఉరవకొండలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎస్.వి.ఎస్.చౌదరి చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేతాజీ జయంతిను భారత ప్రభుత్వం పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తోందన్నారు. 1897 జనవరి 23న కటక్‌లో జానకీనాధ బోస్, ప్రభాబతిబోస్‌లకు జన్మించిన నేతాజీ వామపక్ష భావజాలం కల్గిన భారత జాతీయ ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన వారన్నారు. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చని నమ్మి అది ఆచరణలో పెట్టారని ఆయన మరణం నేటికీ ఒక రహస్యంగానే మిగిలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాధాశ్రమం వ్యవస్థాపకులు దివంగత డి.ఎర్రిస్వామి సోదరి ఖైరూన్‌బీ, యేళ్ల తిమ్మప్ప, వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్, తయూబ్, భాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా కిట్లు, క్రీడా పరికరాలు పంపిణీ

-సద్వినియోగం చేసుకోవాలన్న ఎంఎస్‌ఎంఈ పీసీ చైర్మెన్ చౌడికి కృష్ణ

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



విద్యార్థులకు క్రీడా పరికరాలు అందిస్తున్న దృశ్యం

నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఎస్‌ఎంఈ పీసీ చైర్మెన్ చౌడికి కృష్ణ ఆధ్వర్యంలో పరీక్షా కిట్లు, క్రీడా పరికరాలు, డ్రిల్ పరికరాలు శుక్రవారం పంపిణీ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చౌడికి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయమోహన్, ఎస్ఎంసీ చైర్మెన్ భూమా వన్నూరుస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

-కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టిన టీడీపీ నాయకులు

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ దృశ్యం

రాష్ట్ర విద్య, మానవ వనరులు, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తండ్రి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకొని అతి పిన్న వయసులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నారా లోకేష్ అనతికాలంలోనే అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు యువగళం పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని అధికారంలోకి రాగానే వాటి పరిష్కారానికి దృష్టి సారిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, యర్రగుంట్ల వెంకటేష్, యేళ్ల తిమ్మప్ప, ఆమిద్యాల రాజశేఖర్, బోయ రామాంజినేయులు, పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, పెద్దముష్టూరు రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, ఎం.వరప్రసాద్, కట్టుబడి ఖలంధర్, శంకర సుదర్శన్, వడ్డే లాలుస్వామి, ఎం.పెద్దన్న, బళ్లారి జమీల్, యేళ్ల మణి చౌదరి, ఆమిద్యాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో ముందస్తుగా నోటీసులు ఇవ్వాలి

-జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విష్ణుచరణ్

గుత్తి, జనవరి 23 ప్రభాతవార్త



సర్వేను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ పరిశీలిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూమి రీ సర్వేలో భాగంగా రైతులకు ముందస్తుగా నోటీసులు ఇవ్వాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విష్ణుచరణ్ సంబంధిత అధికారులు ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఊబిచెర్ల గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు గ్రౌండ్ ట్రూ థింక్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, సర్వే ఏడి రూప్లానాయక్, తహశీల్దార్ పుణ్యవతి, డిప్యూటి తహశీల్దార్ సూర్యనారాయణ, సర్వేయర్ మారెన్న, పాల్గొన్నారు.

## కంచిసముద్రం చెరువులో గంగపూజ

లేపాక్షి, జనవరి 23 ప్రభాతవార్త



చెరువులకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండలం కంచిసముద్రం చిన్నచెరువు, పెద్ద చెరువులకు హంద్రీనీవా జలాలను శుక్రవారం విడుదల చేశారు. దీంతో రైతులు గంగపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిఏ వీరయ్య, టిడిపి నేత నాగరాజులు ఇరిగేషన్ శాఖ అధికారి గంగాధర్, ఇంజినీర్ నాగార్జునలు మాట్లాడుతూ లేపాక్షి చెరువులన్నింటినీ సంపూర్ణంగా హంద్రీనీవా జలాలతో నింపడం జరుగుతుందన్నారు. నీరు వృధా కాకుండా సంరక్షించాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు సంఘం అధ్యక్షులు ఆశ్వర్థరెడ్డి, పిబి గంగాధరప్ప, చిన్నచెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు అశ్వర్థరెడ్డి, నాయకులు శ్రీరామిరెడ్డి, ఈడిగ చంద్రశేఖర్, టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూగర్భ జలమట్టాన్ని పెంచడానికి కృషి చేయండిజిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దృశ్యం

అమరాపురం జనవరి 23 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ప్రజలకు ఇంటి పట్టాలను సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ హిందూపురం ఎంపీ పార్థసారథి మ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వచ్ఛభారత్ చైర్మన్ పట్టాభి, సినీ నటుడు బాలాజీ తదితరులు యువ నాయకుడు మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా అమరాపురం మండలానికి చెందిన దాదాపు 2వేల మందికి ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పదివేలు పట్టాలు పంపిణీ మడకశిరలో చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. త్వరలో నూతన ఆర్డీవో బాధ్యతల స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భూగర్భ జలాలు రోజురోజుకీ ఇంకిపోతున్నట్లు భూగర్భ జల మట్టాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని ప్రతి రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పండ్లు ఇంకుడు గుంతలను త్రవ్వని లబ్ధి పొందాలన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూర్యగర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా ప్రతి ఒక్కరూ మూడు సంవత్సరాల పాటు ఉచితంగా విద్యుత్తును పొందవచ్చు అన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా ఇండ్లపై సోలార్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు, ఓసి బీసీలకు మహిళా సంఘాల ద్వారా మరియు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను అందజేసి ఇండ్లపై ప్రధానమంత్రి సూర్యగ ర్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి ,సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరసింహమూర్తి ,మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, జెడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండల టిడిపి క్లస్టర్ లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్ ,చెన్నప్ప, నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి తమ్మదేపల్లి హనుమంతరాయ, మండల తెలుగు యువత అధ్యక్షుడు హలుకూరు నాగరాజు, శ్రీనివాస్, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, కుమార్ స్వామి, తిప్పజ్జ, ఎంపీటీసీ ఓంకార స్వామి, గోపి యాదవ్, డైరెక్టర్ దాదా పీర్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే కని విని ఎరగని రీతిలో ఒకే వేదిక మీద నియోజకవర్గంలో ఉన్న ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి స్థానిక నాయకుల చేతుల మీదుగా ఇండ్ల పట్టాలను అందించడం ఒక బృహతారకమైన కార్యక్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గుప్తా కమాజీ ఎంపీపీలు మీనాక్షి రామిరెడ్డి టిఎన్టిఈసి ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, ఉప్పర్లపల్లి శివకుమార్ ,తెలుగు యువత కార్యదర్శిలు అన్ని పంచాయతీల కన్వీనర్లు బూత్ ఇన్చార్జీలు డీలర్లు చెరువు ఆయకట్ట సంఘం అధ్యక్షులు వార్డ్ మెంబర్లు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## అశోకుని చే...మంత్రి నారా లోకేష్ బర్త్ డే వేడుకలు

-వందలాది మంది జనానికి "కమ్మ" "పచ్చ" భోజనం

-నారా లోకేష్ యువ దళం ట్రస్టును ఏర్పాటు చేసిన...పచ్చా అశోక్

-లోకేష్ పేరిట సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్

-మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా వేడుకలు

-హాజరైన టిడిపి జిల్లా కార్యదర్శి జీనం నరేష్

గోరంట్ల, జనవరి 23 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్



లోకేష్ యువ దళం ట్రస్ట్ పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

రాష్ట్ర విద్య, ఐటి శాఖామంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలో శుక్రవారం మండల టిడిపి నేత పచ్చా అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. గోరంట్ల పట్టణం బస్టాండులో వున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్‌తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి జిల్లా కార్యదర్శి జీనం నరేష్ పాల్గొన్నారు.

**నారా లోకేష్ యువ దళం ఏర్పాటు :** నారా లోకేష్ యువ దళం ట్రస్టును ప్రారంభిస్తున్నామని అందుకు సంబంధించిన పోస్టర్లను మండల టిడిపి నేత పచ్చా అశోక్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు చేతుల మీదుగా విడుదల చేశారు. గోరంట్ల పట్టణంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపినేత పచ్చఅశోక్‌ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, తెలుగు యువత అధ్యక్షులు అచ్యుత్‌చౌదరి, నిమ్మల విద్యాధరణి, అనుమోలు హరి, సుబ్బారెడ్డి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, నబీరసూల్, హాసేన్‌ఖాన్, రాజారెడ్డి, ఆగిశం నాగరాజు, ఉత్తమరెడ్డి, వృషభ, కలీం, జనసేన కావేరి, శామీర్, కురుబ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజి స్ఫూర్తితో యువతరం సైన్యంలో దేశ భద్రత కోసం ముందుకు సాగాలి

కళ్యాణదుర్గం జనవరి 23 ప్రభాతవార్త



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

స్వాతంత్ర ఉద్యమ కాలంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఎదురించి పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి చిరస్మరణీయమని, నేతాజీ బాటలో నడుస్తున్న మనదేశ సైన్యంలో చేరడానికి యువత ముందుకు సాగాలని ప్రధానోపాధ్యా యులు వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేతాజీ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ధైర్యానికి చిహ్నమైన నేతాజీ చూపిన బాటలో యువత నడవాలని పేర్కొన్నారు. ఐసీఎస్ ఉద్యోగాన్ని వదులుకొని స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని, జపాన్ లోని భారతీయ సంతతి, ఇండియా దేశభక్తులతో కలిసి నేతాజీ ఆజాద్ హిందుఫౌజ్ అనే సైన్యంతో బ్రిటిష్ వారిని అండమాన్ నికోబార్ దీవులు వరకు తరిమికొట్టారన్నారు. అనివార్య కారణాలవల్ల 1945లో ఆయన జీవితం అజ్ఞాతవంగామిగిలిపో యిందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజన్న ,వెంకటేశులు, సీతాలక్ష్మి నాగలత, జయలక్ష్మి, మనోహర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది

ధర్మవరంటౌన్, జనవరి 23 ప్రభాతవార్త


2కే రన్‌లో పాల్గొన్న ఆర్డీఓ, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ అధికారులు

ప్రతి ఓటు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోసిస్తుందని ఆర్డీఓ మహేశ్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఎన్నికల నమోదు అదికారి, ఆర్డీఓ మహేశ్ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని పోతుకుంట శివాలయం వద్దనుంచి కాలేజ్ సర్కిల్ వరకు శుక్రవారం నిర్వహించారు.. ఆర్డీఓ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, ప్రజాస్వామ్యప్రక్రియలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని ఆర్డీఓ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ప్రోత్సహించి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 2కే రన్ లో పాల్గొని మొదటగా గమ్యాన్ని చేరుకున్న వారికి బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తహసీల్దార్ సురేశ్ బాబు, ఎంపీడీఓ సాయిమనోహర్, పలువురు ప్రభుత్వ అధికారులు, ఎన్జీఓలు, వివిధసంంఘాలు, విద్యార్థులు యువత పాల్గొన్నారు.

## కందులు కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి

రామగిరి, జనవరి 23 ప్రభాతవార్త


కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసా అధికారి

మండలంలోని కంది పంట సాగుచేసిన ప్రతి రైతు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతుధర క్వింట 8000 వేలు రూపాయలుతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది కావున ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకున్న రైతులు అందరు తమ పరిధిలో ఉన్న సచివాలయంలోని రైతుసేవ కేంద్రంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకొని మండలంలోని వ్యవసాయ అధికారి గోడౌన్ దగ్గరికి తీసుకుని రావాల్సిందిగా కోరారు. కొనుగోలు ఏజెన్సీ వాళ్లకు సూచనలు చేస్తూ వచ్చిన ప్రతి స్టాక్ ను స్టాక్ రిజిస్ట్రేషన్‌లో తప్పకుండా నమోదు చేయవలిసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం నేటికీ వాయిదా

**- సమస్యలు వెలుగులోకి తెచ్చిన విలేకరులపై చిందులు వేసిన సర్పంచులు - మండల స్థాయి అధికారిపై దూషణల పర్వం**

వజ్రకరూరు జనవరి 23 ప్రభాతవార్త


ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఎంపిటీసీ సభ్యులు, సర్పంచులు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం ఎంపిటీసీ సభ్యులు సర్పంచులు బాయ్ కాట్ చేయడంతో సమావేశం వాయిదా పడింది. ఎంపిటీసీల గౌరవ వేతనం మంజూరు చేయాలని, చేసిన పనులకు బిల్లు చెల్లించాలంటూ, సమస్యలు పరిష్కరించినప్పుడు సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారంటూ సభ్యులు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఎంపీడీవో శివాజిరెడ్డి సభ్యులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసిన వారు వినుకుండా ఆయనతో వాగ్వాదానికి దిగారు. సమావేశాన్ని కొనసాగించేది లేదంటూ వెళ్లిపోయారు. ఎంపిపీ దేవితో చర్చించి నేటికి వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. సమస్యలు వెలుగులోకి తెచ్చిన విలేకరులపై చిందులు వేసిన సర్పంచులు గ్రామాలలోని సమస్యలను వెలుగులోకి తెచ్చి, ఉన్నతా ధికారులకు గ్రామస్తులు చేసిన ఫిర్యాదులను ప్రచురించిన విలేకరులపై కొందరు సర్పంచులు చిందులు వేశారు. మేము చేసిన పనులను, మా బిల్లులను పరిశీలించేందుకు, సెక్రటరీలను అడిగేందుకు మీరెవరు..? మీకు ఏం అధికారం ఉంది..? మీరు ఏమైనా పాలేగాల్లా..? సమస్యలను ఇంకొకసారి ఎత్తిచూపితే సహించలేదంటూ విలేకరుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారు. మండల స్థాయి అధికారిపై దూషణలు గ్రామపంచాయతీలను పర్యవేక్షించే ఓ మండల అధికారిపై కూడా సంస్కారాన్ని మరిచి, మహిళా సభ్యులు ఉన్నప్పటికీ అసభ్య పదజాలంతో అధికారిని దూషించారు. దీంతో సమావేశానికి హాజరైన అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.

## బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం పట్ల హర్షం

అమరాపురం జనవరి 23 ప్రభాతవార్త


రాష్ట్ర దళిత మోర్చా బిజెపి ప్రధాన కార్యదర్శి దృశ్యం

భారతీయజనతాపార్టీ దళితమోర్చారాష్ట్ర ప్రధానకార్యదర్శిగా మందలపల్లి బసవరాజు నియమిస్తూ రాష్ట్ర బిజెపి అధిష్టానవర్గం అధికారికంగా ప్రకటించడం విదితమే. ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకుడిగా ఎస్కే, వేమన ,ఎస్వీ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలపై దాదాపు 15 సంవత్సరాలు పోరాటం చేయడంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా లో విద్యార్థుల సమస్యల పట్ల విస్తృతంగా పర్యటించిన నాయకుడిగా మందలపల్లి బసవరాజు పేరుగాంచారు. అనంతరం నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ గా అధిష్టాన వర్గం బాధ్యతలు అప్పగించి నేడు ఎస్సీల బలోపేతం కోసం రాష్ట్ర స్థాయిలో దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అమరాపురం మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన మందలపల్లి బసవరాజు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి. వి ఎన్ మాధవ్ కి, రాష్ట్ర మహా సంఘటన మంత్రి యన్.మధుకర్జికి,రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ కి, దళితమోర్చారాష్ట్రఅధ్యక్షులు పనతలసురేష్ కి, రాష్ట్రప్రధాన కార్యదర్శిమరియు రాయలసీమజోనల్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డికి,దళితమోర్చాఇన్చార్జ్ మట్టప్రసాద్ కి, జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్ కి, జాతీయ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డికి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ కి,పూర్వపు సత్యసాయి జిల్లా ఇన్చార్జి చంద్రమోళికి, మడకశిర నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా పార్టీ అధిష్టాన వర్గం తనపై నమ్మకంతో దళిత మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని పార్టీ బలోపేతమే తన ముందున్న ఏకైక లక్ష్యంగా పనిచేయడంతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. గతంలో మడకశిర అసెంబ్లీ కోకన్వీనర్‌గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినట్లు అమరాపురం బిజెపి నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం లక్ష్యంగా కృషిచేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని బిజెపి నాయకులు చిట్టనడుకు మంజునాథస్వామి, హనుమంతరాయప్ప, ఆలదపల్లి రంగనాథ్ మంజునాథ్, రాజు, తదితరులు పేర్కొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు


పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలలో టిడిపి నేతలు

బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్ర ఉన్నతి కోసం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎనలేనివని కొనియాడారు. రాష్ట్రానికి భవిష్యత్తు ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ను అబివర్ణించారు. తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారన్నారని, ప్రజా సంక్షేమ కార్య నిర్వాహకుడిగా కొనసాగడం హర్షనీయమని, రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముళ్లగూరు అయ్యప్ప, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, జక్కంపూడి నాగభూషణ, బోయపాటి రాము, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, పల్లపోతుల శ్రీరాములు, సర్పంచ్ భర్త రాము, దురగమప్ప, చిట్రా నాగభూషణ, ఐటిడిపి హరి, బాల, దేరంగుల ప్రతాప్, సాకే వీర, రాజా, వడ్డే రాజు, ఉమ్మల చంద్రశేఖర్, బాలాంజనేయులు యాదవ్, తరిగోపుల చౌదరి, ముల్లగూరి గోపాల్, ఐచర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కందుల కేంద్రాలను పరిశీలించిన ఏవో ముస్తఫా..

ధర్మవరం రూరల్ జనవరి 23 ప్రభాతవార్త


కందుల తూకాన్ని పరిశీలిస్తున్న ఏవో ముస్తఫా

ధర్మవరం మార్కెట్ యార్డ్ లో ఏపీ మార్క్ ఫెడ్, ఎన్ సి సి యఫ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కందులు విక్రయ కేంద్రాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఏవో సూచించారు. గిట్టుబాటు ధరలు దక్కుతున్నాయని కంది సాగు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో చిన్నారులకు అక్షర విద్యాభ్యాసం

రొళ్ల జనవరి 23 ప్రభాతవార్త:


పాఠశాలలోఅక్షర అభ్యాసాలు నిర్వహించిన దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ విద్యానికేతన్ ప్రవేట్ పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి పూజలు జరిపారు. ఆనంతరం చిన్నారు లతో సామూహిక అక్షరాభ్యాస నిర్వహించి పలకలపై అక్షరాలు దిద్దించి, విద్యాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ..సంగీతం, కళలు జ్ఞానానికి వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం చేయడం వల్ల పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పాల్గొన్నారు.

## సింగిల్ విండో రిటైర్డ్ ఉద్యోగి గుండెపోటుతో మృతి..

కొత్తచెరువు జనవరి 23 ప్రభాతవార్త.


మృతుడు చిన్నయ్య (ఫైల్ ఫోటో)

కేశా పురం ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయంలో పాక్స్ (pacs )సీఈవో గా పని చేసి రిటైర్డ్ అయిన తలారి చిన్నయ్య (61) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది బంధువులు తెలిపిన వివరాల మేరకు కొత్తచెరువు మండలం నారేపల్లి గ్రామానికి చెందిన తలారి చిన్నయ్య (61) తండ్రి నరసప్ప కేసాపురం ప్రాథమిక సహకార సొసైటీ లో పని చేస్తూ 2025 సంవత్సరంలో రిటైర్డ్ అయ్యారు రిటైర్డ్ అయినప్పటికీ తన సేవలు సొసైటీకి అందించేవారు గురువారం రాత్రి సమయంలో గుండెపోటు రావడంతో హుటాహుటిన అంబులెన్స్ సాకారంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు ఆయనకు భార్య లక్ష్మీనరసమ్మ కుమార్తెలు మోలిక, పల్లవి ఇటీవలే పెద్ద కుమార్తెకి వివాహం చేశారు మండలానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులుసా లక్క గారి శ్రీనివాసులు , సింగిల్ విండో ప్రెసిడెంట్ బాబయ్య, లాయర్ భాస్కర్ తదితరులు మృతుడు చిన్నయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైరం కల్పించి కొంతమేర ఆర్థిక సహాయం చేశారు గ్రామస్తులు సొసైటీ బ్యాంకు సిబ్బంది పలువురు నేతలు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## గరీబ్ కదర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు


సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జనవరి 23 ప్రభాతవార్త

గరీబ్ కదర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణానికి చెందినన్ ఆడపిల్ల పెళ్ళికి సరుకులు ప్లేట్లు గ్లాసులు చీరలు ఇవ్వడం జరిగింది గరీబ్ క ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ భాష మాట్లాడుతూ.. ఈరోజు పెళ్లికి హాజనిమా మల్లికా బేగం. ఫైరోజా చేతుల మీదగా సరుకులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని దాతలు ఇంకా అనేకమంది ముందుకు రావాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రస్ట్ ప్రెసిడెంట్ జిలాన్ భాష ట్రెజరర్ తదితరులు పాల్గొన్నారు

## వసంత పంచమిన సరస్వతికి విశేష పూజలు

బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త


సరస్వతి చెంతన పూజ చేసిన పెన్నులను పంపిణీ చేస్తున్న జడ్పిటిసి తదితరులు

చదువుల మాత సరస్వతిదేవి జన్మదినమైన వసంత పంచమి రోజున పాఠశాలల్లో ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. బత్తలపల్లిలోని జ్యోతి హైస్కూల్ నందు శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో విద్యార్థులు తమ పుస్తకాలు,పెన్నులను విద్యకు సంబంధించిన వస్తువులను చిత్రపటం దగ్గర ఉంచి నమస్కరి స్తూ సరస్వతి కృపను పొందారు. బత్తలపల్లి లోని శ్రీలలితా త్రిపుర సుందరి సమేత ఒంకారేశ్వరుని ఆలయంలో వేద పండితులు విరూపాక్ష రాజేష్ స్వామి సరస్వతికి కుంకుమార్చన నిర్వహించారు. సరస్వతి దేవి చెంతన పెన్నులు ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు చిన్నారుల చేత బియ్యం పై అక్షరాభ్యాసాన్ని ప్రారంభించి విద్యార్థులచే విద్యలో తొలి అడుగు వేయించారు. పూజ అనంతరం కుంకుమ, పెన్నులను జడ్పిటిసి కోటి సుధా, ఎంఈఓ సుధాకర్ నాయక్, వేద పండితులు విరూపాక్ష రాజేష్ స్వామి తదితరులు వివిధ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మిడతల లక్ష్మీనారాయణ, ధర్మ తేజగౌడ్, ఉపాధ్యాయులు శంకరయ్య, నాగ పెద్దిరాజు, అనీల్, రఫీ, వెంకటపతి, లక్ష్మి, నాగలక్ష్మి, పరిహాన, ధనలక్ష్మి, దేవి, సువర్ణ, గీత, మల్లేశ్వరి, వీణ, జ్యోతి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరిటాల రవివర్ధంతికి తరలిరండి

ధర్మవరంటౌన్, జనవరి 23 ప్రభాతవార్త

స్వర్గీయ పరిటాలరవీంద్ర 21వ వర్ధంతి వేడుకలకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని టీడీపీ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 9గంటలకు గాంధీసర్కిల్లోని పార్టీకార్యాలయం వద్ద అల్పాహారం, 9 30గంటలకు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అదేవిదంగా 10గంటలకు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ అనంతరం 11 30గంటలకు ఎల్పీ సర్కిల్లో అన్నాక్యాంటీన్, ఆస్పత్రి వద్దగల అన్నాక్యాంటీన్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యాహ్నం 12గంటలకు కొత్తపేట సర్కిల్, లక్ష్మీచెన్నకేశవపురం, గాంధీసర్కిల్, కొత్తబస్టాండ్ అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నట్టు టీడీపీవర్గాలు తెలిపాయి. మద్యాహ్నం 2గంటలకు గాంధీనగర్ సర్కిల్ నుంచి పార్టీశ్రేణులు బైకులు,వాహననాలలో వెంకటాపురంకు తరలివెళ్లి పరిటాల రవి ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం

రొళ్ల జనవరి 23 ప్రభాతవార్త


స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహించిన దృశ్యం


రథోత్సవం పై ఊరేగించిన దృశ్యం

మండలంలోని రత్నగిరిలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఇటీవల ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా శుక్రవారం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉదయం నుంచి దీక్షా హోమం,జపానుష్టానాలు, బలి ప్రధానం, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మ వార్లకు కళ్యాణోత్సవం జరిపి తదుపరి భక్తులకు మహా మంగళహారతి ఇచ్చి అన్నదానం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం స్వామివారి రథోత్సవం నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి" ఆలయానికి, ఒక ప్రత్యేక చరిత్ర ఉందని అక్కడి చరిత్రకారులు చెప్తున్నారు. ప్రతి సంవత్సరము మాఘమాసంలో శుద్ధ శష్టి రోజున అంగరంగ వైభవంగా స్వామి వార్ల బ్రహ్మరథోత్సవం జరుగుతూ వస్తోంది. ప్రతి అమావాస్య, పౌర్ణమి, మంగళవారం,షష్టి, విశేష రోజులలో,స్వామి వారికి విశేష పూజలు, నిర్వహిస్తున్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్ణేశ్వర స్వామి కళ్యాణోత్సవం

అగళి, జనవరి 23 ప్రభాతవార్త


శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్ణేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

రత్నగిరి గ్రామంలో వెలిసిన పురాతన సుబ్రహ్మణేశ్వరస్వామి కళ్యాణోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. వేకువజామునుంచే వల్లి దేవసేన సుబ్రహ్మణ్ణేశ్వర స్వామిని వివిధ అభిషేకాలు నిర్వహించారు. పాలు, నెయ్యి, తేనె, చెక్కెరతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం వివిధ ఆభరణాలతో రంగురంగు పూలతో, పత్రాలతో అలంకరించారు. గత రెండు రోజుల నుంచి సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలు నిరవ్రహిస్తున్నారు. వివాహాలు కానివారు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొంటే ఐశ్వర్యం సిద్దిస్తుందని, అన్ని మంచే జరుగుతాయని భక్తుల విశ్వాసం.

## సొసైటీ పనితీరులో బూదిలి సొసైటీ కి ప్రోత్సాహక బహుమతి

గోరంట్ల జనవరి 23 ప్రభాత వార్త


మెమెంటో అందుకుంటున్న దృశ్యం.

కంప్యూటరికరణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచ్చినందుకు బూదిలి రైతు సహకార సొసైటీ సిబ్బందిని అనంతపురం హెడ్ ఆఫీస్ లో డీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖరాణి, అనంతపూర్ జిల్లా సహకార అధికారి అరుణకుమారి మరియు ఏపీ సి ఓ బి అధికారి తేజస్వాణి మేడం చేతుల మీద ఈ రోజు మెమంటో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బూదిలి సొసైటీ సీఈవో అన్వర్ మాట్లాడుతూ సొసైటీ పనితీరును అభినందిస్తూ మెమెంటో ఇవ్వడం ఆనందంగా ఉందని ఎందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు.

## సత్యనారాయణపేటలో వీధికుక్కల స్వైర విహారం..!

-నలుగురు మహిళలకు గాయాలు

-పంచాయతీ కార్యాలయంలో బాధితుల ఆందోళన

-ప్రతిరోజూ కుక్కల దాడులు అధికమయ్యాయని ఆవేదన

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త


కుక్కకాటు గాయాలను చూపుతున్న మహిళలు

పట్టణంలోని కెనరా బ్యాంకు వెనుక గల సత్యనారాయణపేటలో శుక్రవారం వీధి కుక్కలు స్వైర విహారం చేయడంతో నలుగురు మహిళలు గాయపడ్డారు. కాలనీకు చెందిన నాగలక్ష్మి, గోవిందమ్మ తదితరులు నడిచి వెళుతున్న సమయంలో వీధి కుక్కలు వెంటపడి కొరికి గాయపర్చాయి. కాలనీలో ఇంటి నుండి బయటకి రావాలంటే భయపడాల్సి పరిస్థితులు నెలకొన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలకు భయపడి పిల్లలను పాఠశాలలకు కూడా పంపించలేకపోతున్నామని వాపోతున్నారు. గాయపడిన మహిళలతోపాటు కాలనీలోని మహిళలు పంచాయతీ కార్యాలయంకు చేరుకొని ఇంచార్జ్ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ ముందు ఆవేదన వెలిబుచ్చారు. వీధి కుక్కలను పట్టించాలని డిమాండ్ చేశారు. కాగా పట్టణంలోని పాత బళ్లారి రోడ్డు, 10వ వార్డు, 11వ వార్డు పార్కు ఆంజినేయస్వామి గుడి వెనుక గడిచిన రెండు రోజుల్లో కాలనీవాసులు నలుగురైదుగురితోపాటు ముగ్గురు పిల్లలపై కుక్కలు దాడి చేసి గాయపర్చినట్లు సమాచారం. దీంతో స్పందించిన కార్యదర్శి ఉన్నతాధికారులకు నివేదించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.


పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ

## క్షేత్రస్థాయి నుండి పార్టీను బలోపేతం చేయడానికి కృషి

-ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త


నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశం దృశ్యం

జనసేన పార్టీను క్షేత్రస్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులనుద్దేశించి నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమం త్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీను బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీతో ఐకమత్యంగా ఉండాలన్నారు. పార్టీ అధ్యక్షుని ఆదేశాల మేరకు నూతన మండల కమిటీలు, గ్రామ కమిటీలు, వార్డు ఇంచార్జులను త్వరలో పూర్తిస్థాయిలో ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలన్న విషయమై పార్టీ శ్రేణులతో ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాల కన్వీనర్లు చంద్రశేఖర్, అచనాల కేశవ్, నగేష్, సుధీర్, నాయకులు దేవేంద్ర, రాజేష్, హరిశంకర్ నాయక్, రమేష్, తిలక్, మల్లికార్జున, నీలకంఠ, మణికుమార్, అనీల్, భోగేష్, సోము, ధనుంజయ, భద్ర, రమేష్, భీమా, రమణ, అభి, శేఖర్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## రొద్దంలో ఐటీ శాఖ మంత్రినారా లోకేష్ జన్మదిన వేడుకలు

రొద్దం. జనవరి 23 ప్రభాతవార్త


నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెదేపా నాయకులు.

మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్య ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక మండల తెదేపా నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి నారా లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సీనియర్ తెదేపా నాయకుడు మధవ నాయుడు మాట్లాడుతూ యువగలం పాదయాత్రలో నిరుద్యోగ సమస్యలను తెలుసుకొని నేడు నేడు మంత్రి లోకేష్ బాబు రాష్ట్ర అభివృద్ధి కోసం నూతన పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నాడని విద్య వ్యవస్థలో నూతన మార్పులను తీసుకొని వచ్చి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు కష్టపడుతూ పేదవారి అభ్యున్నతి కోసం కష్టపడటం గర్వంగా ఉందని నారా లోకేష్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు వీరాంజనేయులు రామచంద్ర పవన్ కుమార్ వి చంద్రశేఖర్ కే చంద్ర సిద్ధన్న ఉమాశంకర్ రామకృష్ణ ఆదిశేషు రుద్ర రమేష్ సూరి నాగేంద్ర రాజేష్ రాజు తదితరులు మండల వ్యాప్తంగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన మాల మహానాడు నాయకులు

అమరాపురం జనవరి23 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ దళితమోర్చారాష్ట్ర ప్రధానకార్యదర్శిగా మందలపల్లి బసవరాజు నియమిస్తూ రాష్ట్ర బిజెపి అధిష్టానవర్గం అధికారికంగా ప్రకటించడం పట్ల అమరాపురం మండల మాల మహా నాడు నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేస్తూ బసవరాజుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన మందలపల్లి బసవరాజుకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి. వి ఎన్ మాధవ్ కి రాష్ట్ర బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మాల మహానాడు అధ్యక్షుడు మిరపసముద్రం నరసింహామూర్తి, మాల మహానాడు నాయకులు కాచికుంట వెంకటేష్, ఉదుగురు రాజశేఖర్, మల్లికార్జున, జయరామప్ప, అశోక్, న్యాయవాది కృష్ణమూర్తి తదితరులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది సీల అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

రామగిరి, జనవరి 23 ప్రభాతవార్త

శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి విద్యార్థులు స్మరించుకున్నారు. వారు భారతదేశానికి చేసిన సేవలు గురించి భారత స్వతంత్ర సంగ్రామంలో వాళ్ళ యొక్క ముఖ్య పాత్ర గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. తదనంతరం సుభాష్ చంద్రబోస్‌కు విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ సెల్యూట్ చేసి నివాళులర్పించారు. పిల్లలకు సుభాష్ చంద్రబోస్ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# ఇంటి పట్టాల కోసం స్థలం పరిశీలించిన తాసిల్దార్



స్థలాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్ బ్రహ్మయ్య

కనేకల్ జనవరి 23 ప్రభాతవార్త

కనేకల్లు మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 40. 41 లో ప్రభుత్వ ఆదేశముల మేరకు కణేకల్లు గ్రామంలో అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయుటకు ప్రభుత్వ స్థలము ను తహశీల్దార్ బ్రహ్మయ్య శుక్రవారం పరిశీలించారు. సందర్భంగా తాసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ 40 41 సర్వే నంబర్లు స్థలం ఎంత ఉంది ఎంత విస్తీర్ణంలో ఖాళీ ఉంది అని పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపనట్లు ఆయన తెలిపారు. పై అధికారులు ఆదేశాల మేరకే అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు పవన్ కుమార్, రుద్రప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ రాజు, లాలెప్ప, బీటీ రమేష్, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకాలువ చోరువుతో త్రాగునీటి సమస్యకు పరిష్కారం

## సర్పంచ్ జయరామ్ చౌదరి

కనేకల్లు జనవరి 23 ప్రభాతవార్త



పైపులైనుని పరిశీలిస్తున్న సర్పంచ్ జయరాం చౌదరి

కనేకల్ మండల పరిధిలోని ఎన్ అనుమాపురం గ్రామమునందు గత పది సంవత్సరం నుండి త్రాగునీటికి సమస్యగానే ఉండేది రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు చోరవతో హనుమాపురంలో పైప్‌లైన్ మరమ్మత్తులకు 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు దీంతో గ్రామానికి శాశ్వతంగా పైప్‌లైన్ సమస్యకు పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయరాం చౌదరి నేరుగా మరమ్మత్తులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవతో పైప్‌లైన్ మరమ్మత్తులకు 15 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. గురువారం నుంచి అధికారులు పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. తరచూ పైప్‌లైన్ పగిలిపోవడం వల్ల, ముఖ్యంగా వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే స్పందించి నిధులు కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్నందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మరియు సర్పంచ్ జయరాం చౌదరి పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. జయరాం చౌదరి వెనుక తెలుగుదేశం పార్టీ నాయకులు శరబన్నగౌడ ఉన్నారు.

# ఆకట్టుకున్న చెక్కభజన కోలాటం

బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త



లయబద్ధంగా నృత్యం చేస్తున్న చెక్కభన కళాకారులు

మండల కేంద్ర మైన బత్తలపల్లిలో గ్రామ పెద్దల ఆధ్వ ర్యంలో కులమ తాలకు అతీతంగా వారం రోజులు పాటు నిర్వహిస్తున్న ఇమామ్ కాశీం గంధం ఉత్సవాల లో భాగంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు నిర్వహించిన చెక్కభజన ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది హాజరత్ ఏ హిమాం భాశీం ట్రస్ట్. ఛైర్మన్, నిర్వాహకులు మక్తుం భాశీంచలి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో బత్తలపల్లి, మడుగుపల్లి, నిడిమామిడి, యల్లుట్ల, చాపట్ల గ్రామాలకు చెందిన చిన్నారులు నిర్వహించిన చెక్కభజన ఆకట్టుకుంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన పర్ణశాలలో డప్పు వాయిద్యాల నడుమ పండరి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ భజన గురువు మండల కాటమయ్య బృందం ఆధ్వర్యంలో కళాకారులు లయబద్ధంగా చేసిన చెక్కభజన ప్రదర్శన ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాళ్లకు గజ్జెలు కట్టి, చేతుల్లోని చెక్కలతో తాళం వేస్తూ భక్తి పాటలకు, జానపద గేయాలకు అనుగుణంగా వారు చేసిన నృత్యం చూపరులను ఆకట్టుకుంది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు చేసిన ఈ ప్రదర్శన ప్రజలకు మంచి ఉత్సాహాన్ని నింపింది. గురువులు చిన్నప్ప, నాగరాజు, దస్తగిరి, గోపాల్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు మక్తుం కుటుంబ సభ్యులు, కళాకారులు, కళాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన తహశీల్దార్

చిలమత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న తహశీల్దార్

చిలమత్తూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం తహశీల్దార్ మనోజ్ కుమార్ పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన భోజనం రుచిచూసి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని వంటచేసేవారు శుభ్రతపాటించాలన్నారు. మెనూ ప్రకారం వంటలు తయారు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులను తహశీల్దార్ ఆదేశించారు.

# ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

## రాష్ట్ర భవిష్యత్తును మారుస్తున్న నాయకుడు నారాలోకేశ్

## నారాలోకేశ్ జన్మదినవేడుకల్లో పరిటాలశ్రీరామ్

ధర్మవరంటౌన్, జనవరి 23 ప్రభాతవార్త



తెలుగు మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న పరిటాలశ్రీరామ్

రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని అబివృద్ధి వైపు నడిపిస్తున్న నాయకుడు విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో నారాలోకేశ్ జన్మదిన వేడుకలను టీడీపీనాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక దుర్గమ్మ ఆలయంలో నారాలోకేశ్ పేరిట అబిషేకాలు ప్రత్యేక పూజలుచేయించారు. టీడీపీకార్యాలయంవద్ద పేదలకు అల్పాహారాన్ని అందజేశారు. అనంతరం అక్కడే టీడీపీనాయకులు, కార్యకర్తలు బారీకేక్ ను కట్‌చేసి లోకేశ్ జన్మదినవేడుకలను జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీచేశారు. అన్నక్యాంటిన్ వద్ద ఏర్పాటుచేసిన కేకు పరిటాలశ్రీరామ్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళలతో కలిసి కేక్‌కట్‌చేసి, వేడుకలను జరుపుకున్నారు అనంతరం అన్నక్యాంటీన్‌లలో మిఠాయిలు పంపిణీచేయడంతోపాటు అన్నదానం చేశారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ..యువగళం పాదయాత్ర ద్వారా టీడీపీని అదికారంలోకి తీసుకురావడంలో చాలాకీలక పాత్రపోషించారన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారాలోకేశ్ పాత్ర ఎంతో ఉందన్నారు. అదేవిధంగా తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిది చిన్నూరు విజయ్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకు పరిటాలశ్రీరామ్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు కమతం కాటమయ్య, చింతలపల్లిమహేశ్ చౌదరి, పరిశేసుధాకర్, పణికుమార్, సంధారాఘవ, పురుషోత్తం గౌడ్, మద్దిలేటి, రాళ్లపల్లిషరీఫ్, గుడిపాటి చంద్ర, షేట్ చంద్ర, చింతపులుసుపెద్దన్న, జింకాపురుషోత్తం, సాయి కృష్ణ, వంట రమేష్, మేకలరామాంజి, రాంపురంశీన, అంబటిసనత్, కేశగాళ్లశీన, కొత్తపేట ఆది, రాంపురంశీన, అంబటిసనత్, కేశగాళ్లశీన, మాధవరెడ్డి, బొట్టుకిష్ట, జింకల రాజన్న, కరెంటుఆది, గంగారపురవి, ధనుంజయ నాయుడు, రాజ్ కుమార్ నాయుడు, మాబుసాబ్, చీమల రామాంజి, పూజామొబైల్‌సాయి, చిన్నవీరప్ప, లింగప్ప, లెజెండ్‌నారాయణస్వామి, సలీంభాష, వెంకటరమణ, మేకలలోకేష్, హేమరాజు, కమ్మే శివకుమార్, వరదరాజులు, బీరే శ్రీనివాసులు, కిరోసిన్ పోతలయ్య, కత్తులబాబ్జి, నాగరాజు, గిరక నాగేంద్ర, రావులచెరువుకుళ్లాయప్ప, అద్రమహేశ్, క్లస్టర్ రామాంజి, చికెన్ రాము, శ్రీనివాసరాజు, మార్కెట్ రహీం, తిరుపాల్, పఠాన్ బాబుఖాన్ పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల ద్వారా కంది విత్తనాల కొనుగోలు

అమరాపురం జనవరి 23 ప్రభాతవార్త

అమరాపురం మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి కంది విత్తనాలను కనీస మద్దతు ధర రూ.8వేలు (క్వింటాలుకు) ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కొనుగోళ్లు ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా కొనుగోలు కేంద్రం ద్వారా నిర్వహించబడతాయని, రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, పంట పాస్‌బుక్, రైతు నమోదు వివరాలు తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కంది విత్తనాలనే స్వీకరిస్తామని తెలిపారు. కంది విత్తనాలలో తేమ శాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలని, ఇతర నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన కంది విత్తనాల ధరను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రైతులు మరిన్ని వివరాల కోసం తమకు సమీపంలోని రైతు సేవా కేంద్రాల అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఈ నారి సిఆర్‌పిలకు శిక్షణ కార్యక్రమం

వజ్రకరూరు జనవరి 23 ప్రభాతవార్త



సభ్యుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో చంద్రోదయ మండల సమాఖ్య, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో శుక్రవారం ఈ నారి, సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డ్వాక్రా మహిళలకు సాంకేతికతపై అవగాహన కల్పించి మొబైల్ యాప్ల ఆన్లైన్ సేవలను ఎలా ఉపయోగించాలో ఇతర బ్యాంకింగ్ సేవలపై సంబంధిత అధికారులు శిక్షణ ఇచ్చారు. రోజురోజుకు మారుతున్న సాంకేతిక పై మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సక్రమంగా రుణాలు చెల్లించిన మహిళా సంఘాలకు ఎనిమిది లక్షల రూపాయల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన వారు ఇతర సంఘం సభ్యులను స్వార్థపూరిత కార్యక్రమాలు చేపట్టమని సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ నారీల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్త్రీ నిధి జోనల్ డీజీఎం శశికుమార్, మేనేజర్ హర్షవర్ధన్, ఏపీఎం శారద, మండల మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు అనిత, సీసీలు వెంకటేశు, ఏసోబు, రామాంజనమ్మ, సత్యనారాయణ, ఎఫ్ పీఓ ఏపీఎం బద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పిఎస్ జూనియర్, ఏఎన్‌కె డిగ్రీ కాలేజీల్లో...ఘనంగా సరస్వతీదేవి జయంతి వేడుకలు

గోరంట్ల, జనవరి 23 ప్రభాతవార్త



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కరస్పాండెంట్

ఎస్ ఏ వి ఎస్ జూనియర్ కళాశాల, ఏఎన్‌కె డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా వసంత పంచమి సరస్వతీ మాత జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ సరస్వతీదేవి జయంతిని మనమే కాకుండా దేశంలో అన్ని విద్యాలయాల్లో నిర్వహించుకుంటారన్నారు. అలాగే బసర సరస్వతీ ఆలయంలో 4సంవత్సరాలు దాటినపిల్లలకు ఈరోజునే అక్షరాభ్యాసం చేయిస్తారన్నారు. పరీక్షలు దగ్గరపడుతుండడంతో కష్టపడి బాగాచదివితే మీ కష్టానికి సరస్వతీమాత ఆశీస్సులు వుంటాయన్నారు. సీనియర్ అధ్యాపకులు రమేష్, రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఒకనేల మాత్రమే పరీక్షలు ఉన్నాయని ఇప్పటి నుండి బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఇందుకు సరస్వతీమాత ఆశీస్సులు మీకు ఉండాలని ఆశిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎస్ కళాశాల సిబ్బంది, ఏఎన్‌కె కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన టీడీపీనాయకులు

ధర్మవరంటౌన్, జనవరి 23 ప్రభాతవార్త



నూతన మున్సిపల్ కమిషనర్ ను కలిసిపుష్పగుచ్చాన్ని అందజేస్తున్న టీడీపీనాయకులు

ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణయ్యను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలో 40 వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కమిషనర్ అన్ని రాజకీయపార్టీల నాయకులు సహకరిస్తే మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామన్నారు. కమిషనర్ ను కలిసిన వారిలో టీడీపీనాయకులు కమతం కాటమయ్య, చింతలపల్లిమహేశ్ చౌదరి, పరిశేసుధాకర్, పణికుమార్, రాళ్లపల్లిషరీఫ్, చింతపులుసు పెద్దన్న, మాదవరెడ్డి, బీబీ, తలారి వెంకటలక్ష్మి, అంబటిసనత్, రాంపురంశీన, వంటరమేష్, బాస్కర్ చౌదరి, గంగారపురవి, రాజ్ కుమార్ నాయుడు, చిన్నూరు విజయ్ చౌదరి, వెంకటనారాయణ, మాబుసాబ్, ఆటోవలి, మేకల లోకేష్, హేమరాజు, శివకుమార్, గిరక నాగేంద్ర, అమరాసుధాకర్, పోతుకుంటరవి, బీరేశీన, దనుంజయనాయుడు, ఉన్నారు.

# సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

## -వసంత పంచమి కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



పట్టణంలోని వెలుగు కార్యాలయం ప్రక్కనగల దుర్గాభవాని ఆలయంలో అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమించారు. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం వసంత పంచమి కావడంతో తెల్లవారుజాము నుండి అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు కొనసాగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొనగా మహిళ భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనేక మంది తమ పిల్లలకు ఆలయంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలను అందించింది.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకం

## -ఉరవకొండలో ఘనంగా 129వ జయంతి వేడుకలు

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. నేతాజీ 129వ జయంతి సందర్భంగా పట్టణంలో శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి..నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అనే నినాదంతో భారత జాతీయ సైన్యాన్ని బలోపేతం చేసి బ్రిటీష్ వారికి వ్యతిరేఖంగా పోరాడారన్నారు. సుభాష్ చంద్రబోస్ నిరుపమానమైన ధైర్య సాహసాలు, దేశపట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గౌరవిస్తూ ఆయన జయంతిని పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉక్కీసుల గోపాల్, పి.లెనిన్‌బాబు, వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్, యం.ఓబులేసు, మోపిడి చంద్ర, పోసా రాము, సాయి సుందర్, బెస్త రామన్న, ఆటో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

## -జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వకృత్వ పోటీలు

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త




కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి తప్పకుండా వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, ఇతర ఏ ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకొని నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులదంరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు ఎం.సిరాజ్ ఆలీఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎం.పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఎక్సైజ్ కేసుల్లో జప్తు చేసిన వాహనాల వేలం

## -హాజరై డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ బి.రామ్‌మోహన్‌రెడ్డి

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



వాహనాల వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఎక్సైజ్ కేసుల్లో జప్తు చేసిన వాహనాల వేలం శుక్రవారం సజావుగా జరిగింది. డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.రామ్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేలంలో 2 ద్విచక్రవాహనాలు 6,700 రూపాయలకు అమ్ముడుపోయాయని (జీఎస్టీ రూ.1206) అధికారులు తెలిపారు. టాటా సుమో కొనగోలుకు ఎవరూ ముందుకు రాలేదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బెలుగుప్ప, జనవరి 23 ప్రభాతవార్త



స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పదవ తరగతి విద్యార్థినిలకు సాక్షి పత్రిక యాజమాన్యం తరఫున స్టడీ మెటీరియల్ శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 71 మంది విద్యార్థినిలు విద్యార్థులకు కేజీబీవీ పాఠశాలలో 43 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్టడీ మెటీరియల్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలని ఈ సందర్భంగా సాక్షి పత్రిక ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటప్రసాద్ కేజీబీవీ ఎస్‌ఓ నాగరత్న, సాక్షి పత్రిక ఎస్ఆర్ తిమ్మప్ప, సిఓ శివ జర్నలిస్ట్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యర్రాయపల్లి జగనన్న కాలనీలో నీటి ఎద్దడిపై కాలనీవాసులు నిరసన

బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త



డిప్యూటి ఎంపీడీఓ కిష్టప్పకు వినతి పత్రం అందజేస్తున్న యుర్రాయపల్లి జగనన్న కాలనీవాసులు

గ్రామంలో మా కాలనీపై సీతకన్ను వేశారు.. నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.. అయినా ఎవ్వరూ పట్టించుకోవడంలేదంటూ మండలంలోని యర్రాయపల్లి జగనన్న కాలనీవాసులు డిప్యూటి ఎంపీడీఓ క్రిష్టప్పకు మొరపెట్టుకున్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయానికి గ్రామానికి చెందిన కమతం కాటమయ్య, కలుగూరు ఈశ్వరయ్య. గంజి నాగభూషణ, కమతం మల్లేసు కొంత మంది మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేసి డిప్యూటి ఎంపీడీఓ క్రిష్టప్పకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుఖి మాట్లాడుతూ కాలనీలో ఉన్న రెండు పంచాయతీ బోర్లు గత వారం రోజులుగా అడుగంటిపోవడంతో త్రాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. మూగజీవాలకు కూడా నీరు అందడంలేదన్నారు. నీటి ఎద్దడి కారణంగా రోజు వారీ అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో పాడి పశువులు, గొర్రెలకు త్రాగునీరు లేక అవస్థలు పడుతున్నామని వివరించారు. గ్రామంలోని బోరుబావుల్లో భూగర్భజలాలు వేగంగా అడుగంటిపోవడంతో రానున్న వేసవిలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందనే భయాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు. సత్యసాయి పైపులైను ఏర్పాటు చేసి నీరు అందించాలని కోరారు. ప్రజల కనీస అవసరాలను గుర్తించి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిబద్ధతతో స్పందించాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన డిప్యూటి ఎంపీడీఓ గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించి, పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగభూషణ, రామకృష్ణ, నారాయణస్వామి, శ్రీనివాసులు, రేవంత్, సూరీ. విశ్వనాథ్, వీరనారప్ప, మహిళలు రామలక్ష్మి, లక్ష్మి, నాగలక్ష్మి, నాగవేణి, పెద్దక్క, మమత, శివమ్మ, పావని, కవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్య మౌలిక హక్కు...సాధించుకుందాం

## -కేంద్రీయ విద్యాలయంలో...జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు

గోరంట్ల, జనవరి 23 ప్రభాతవార్త




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని పాలసముద్రం వద్ద గల కేంద్రీయ విద్యాలయం విద్యార్థులచే జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పాలసముద్రంలో బాలికల విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, బాలికల హక్కులు, విద్య అవసరం, సమానత్వం వంటి అంశాలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.కృష్ణారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరిస్తూ ప్రతి బాలికకు విద్య అనేది మౌలిక హక్కు అని తెలిపారు. సమాజ అభివృద్ధిలో బాలికల పాత్ర ఎంతో కీలకమని, విద్య ద్వారానే వారు తమ కలలను సాకారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాలికల విద్యపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# డ్రైవర్లు తమ కుటుంబాల సంక్షేమం గుర్తించాలి

## -గేట్స్ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన

గుత్తి, జనవరి 23 ప్రభాతవార్త



వాహన డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వాహనాలు నడిపే డ్రైవర్లు వాహనంలో ఉన్న ప్రయాణీకుల సంక్షేమంతో పాటు తన కుటుంబీకులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఎంవిఐలు రాజబాబు, మనోహర్‌రెడ్డిలు సూచించారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం “రోడ్డు భద్రత యే ప్రాణ రక్షణ...ప్రమాదాల నివారణ యే లక్ష్యం” అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణిలు టోల్ ప్లాజా వద్ద డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి గులాబీ పువ్వు అందిస్తూ సీటు బెల్టు వినియోగించడం, ఓవర్ స్పీడ్ వల్ల ప్రమాదాలు, సిగ్నల్స్ పాటించడం వంటి అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ లహరి, ఏఓ ఇంతియాజ్‌బాషా, సాయినాథ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుత్తిలో నాడీ వైద్య శిబిరం

గుత్తి, జనవరి 23 ప్రభాతవార్త



రోగులను పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మర్మ చిరో ప్రాక్టర్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత నాడి వైద్యఆయుర్వేదశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ షేక్‌సలీంఅహ్మద్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైగ్రేన్ తలనొప్పి, వెన్నుపూస సంబంధిత వ్యాధులు, మోకాలు నొప్పులు, సయాటికా తదితర వాటికి సంబంధించి రోగులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో దాదాపు 100 మందికి పైగా రోగులు పాల్గొన్నారు.

